వార్త

# కరెంటు లేకుండా వైద్యం ఎలా చేస్తున్నారు?

## గుడిమల్కాపూర్ పిహెచ్‌సి సేవలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం



పీహెచ్‌సీలోని విద్యుత్ సమస్యపై విద్యుత్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.

**మెహిదీపట్నం, జనవరి 6, ప్రభాతవార్త :** ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో గత మూడు నెలలుగా కరెంట్ లేకపోతే అధికారులంతా ఏం చేస్తున్నారని కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణీలు, పేషెంట్ల బాధలు కనిపించడం లేదా అంటూ అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్‌లో పర్యటించిన మంత్రి కిషన్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన అనంతరం అక్కడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రోగుల ఇబ్బందులు, వసతుల కొరత, వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో మొత్తం చీకటి ఉండటాన్ని గమనించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇదేమిటని అక్కడి అధికారులను ప్రశ్నించారు. మూడు నెలలుగా వైరింగ్ కాలిపోయి కరెంట్ లేక అంధకారంలోనే విధులను నిర్వహిస్తున్నామని పీహెచ్‌సీ అధికారులు తెలపడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కిషన్‌రెడ్డి ఉన్నతాధికారులకు ఫోన్‌చేసి వెంటనే పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పీహెచ్‌సీలకు కేంద్రప్రభుత్వం కూడా నిధులను మంజూరు చేస్తుంది కాదా... మరమత్తులు ఎందు చేయించడం లేదని మరల అధికారులను అడగడంతో అలాంటిది ఏమీ ఇవ్వడం లేదని అధికారులు బదులిచ్చారు. తక్షణమే పీహెచ్‌సీలో పనులను ప్రారంభించి కరెంట్ వచ్చాలా చూడాలన్నారు. డబ్బులు లేకుంటే తన దృష్టికి తీసుకురావాలి కానీ..విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని మంత్రి కిషన్‌రెడ్డి అధికారులను హెచ్చరించారు. అనంతరం పలువురు పేషెంట్లు, మహిళలతో మాట్లాడి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.

Date: 07/01/2023, Edition: Hyderabad Main(Hyderabad Main.), Page: 3
Source : https://epaper.vaartha.com/

# కరెంట్ లేకుండా వైద్యం ఎట్ల చేస్తరు?

- మూడు నెలలుగా అంధకారంలోనే పీహెచ్‌సీ
- అధికారులపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం



వైద్యులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**దిశ ప్రతినిధి, హైదరాబాద్:** ఆస్పత్రిలో కరెంట్ లేకుండా వైద్యం ఎట్ల చేస్తరని అధికారులపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లో మూడు నెలల నుంచి కరెంట్ లేకపోతే అధికారులంతా ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని గుడిమల్కాపూర్ ఉషోదయ కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడి పట్టణ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆస్పత్రిలో మొత్తం చీకటి ఉండటాన్ని గమనించి ఇదేమిటని ప్రశ్నించారు. మూడు నెలలుగా వైరింగ్ కాలి పోయి కరెంట్ లేక అంధకారంలోనే విధులు నిర్వహిస్తున్నామని చెప్పారు. దీంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేసి ఉన్నతాధికారికి ఫోన్ చేశారు. కరెంట్ లేకుంటే మీరు ఏం చేస్తున్నారు? గర్భిణులు, చిన్న పిల్లల ఇబ్బందులు, డాక్టర్ల కష్టాలు కనిపించడం లేదా? భారత ప్రభుత్వం కూడా పీహెచ్‌సీలకు డబ్బులు ఇస్తున్నది కదా? ఎందు కు మరమ్మతు చేయించడం లేదు?' అని ప్రశ్నిం చారు. డబ్బులు లేకుంటే తన దృష్టికి తీసుకురావాలి కానీ విధులపట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని కిషన్ రెడ్డి హెచ్చరించారు. అనంతరం పలువురు పేషెంట్లు, మహిళలతో మాట్లాడి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.

# హైటెక్ సిటీ చూపెట్టి.. సిటీ అంతా

# డెవలప్ అయిందంటే ఎట్ల?

## స్లమ్స్ అభివృద్ధి చెందితేనే నగరం డెవలప్ అయినట్లు: కిషన్‌రెడ్డి

- మూడు నెలలుగా పీహెచ్‌సీలో కరెంట్ లేకుంటే ఎట్ల?
- మెడికల్ ఆఫీసర్లపై కేంద్రమంత్రి ఆగ్రహం

**మెహిదీపట్నం/పద్మారావునగర్, వెలుగు:** మాదాపూర్, హైటెక్ సిటీ అభివృద్ధి చెందితే హైదరాబాద్ సిటీ అంతా అభివృద్ధి చెందినట్లేనా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఆయన శుక్రవారం గుడిమల్కాపూర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించి మాట్లాడారు. మాదాపూర్, హైటెక్ సిటీలను చూపెట్టి నగరం మొత్తం అభివృద్ధి జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకోవడం పద్ధతి కాదన్నారు. పేదలు నివసించే మురికివాడల(స్లమ్స్)ను అభివృద్ధి చేసినప్పుడే.. నగరం అభివృద్ధి చెందినట్లు అని అన్నారు. తర్వాత గుడిమల్కాపూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో 3 నెలలుగా సరిగా కరెంట్ లేదని స్థానికులు తెలపడంతో వెంటనే ఆ పీహెచ్‌సీని సందర్శించి సంబంధిత వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణులు, పేషెంట్ల బాధలు కనిపించడం లేదా? అని ఆఫీసర్లు ఇన్ని రోజులుగా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కూడా పీహెచ్‌సీలకు డబ్బులు ఇస్తున్నది కదా? ఎందుకు రిపేర్ చేయించలేదని ప్రశ్నించారు. ఇయ్యాల్నే పనులు మొదలు పెట్టి కరెంట్ వచ్చేలా చూస్తానని వైద్యాధికారి డాక్టర్ అనురాధ మంత్రికి వివరణ ఇచ్చారు. తర్వాత బన్సీలాల్ పేట డివిజన్ బీజేపీ నేత కుర్మ శంకర్ తల్లి కుర్మ లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. శంకర్ ఇంటికి వెళ్లి కిషన్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లింగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట పార్టీ నేతలు గౌతమ్ రావు, కరుణాకర్ తదితరులు ఉన్నారు.




### 'వీ6 వెలుగు' న్యూ ఇయర్ క్యాలెండర్ బాగుంది

**న్యూఢిల్లీ, వెలుగు:** లంబాడీ థీమ్‌తో 'వీ6 వెలుగు' తెచ్చిన కొత్త సంవత్సరం 2023 క్యాలెండర్ బాగుందని కిషన్ రెడ్డి మెచ్చుకున్నారు. ఢిల్లీలోని తన కార్యాలయంలో క్యాలెండర్‌ను చూసిన కేంద్ర మంత్రి.. వీ6 వెలుగు టీంను అభినందించారు. గిరిజనుల థీం గొప్ప ఆలోచన అని కితాబిచ్చారు. తెలంగాణలోని గిరిజన జాతులు, వారి సంస్కృతి, సంప్రదాయాలను కళ్లకు కట్టేలా వీ6 వెలుగు ఈ ఏడాది క్యాలెండర్‌ను రూపొందించింది. కాయితి లంబాడ, కొమ్మ కోయ, గోండు జాతుల నృత్యాలు, పండుగలను క్యాలెండర్ ద్వారా ప్రజల ముందుకు తెచ్చింది.

# మరమ్మతులకు డబ్బు లేకుంటే ఇస్తా.. చందాలు సేకరిస్తా

## ఆరోగ్య కేంద్రం దుస్థితిపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం



ఎస్పీహెచ్‌వో డా.అనురాధతో సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: “ఆరోగ్య కేంద్రంలో చీకటి. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రానికి వచ్చే గర్భిణులు, చిన్నారులకు ఎలా చికిత్స చేస్తారు? మరమ్మతులకు డబ్బులు లేకుంటే నేను ఇస్తా. కాదంటే కాలనీలో ఇంటింటికీ తిరిగి చందాలు సేకరిస్తా” అంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వైద్యాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాంపల్లి నియోజకవర్గంలోని ఉషోదయ కాలనీలో రూ.8 లక్షలతో పార్కు అభివృద్ధి, రూ.15.50 లక్షలతో కాలిబాట నిర్మాణం, భోజగుట్ట శివాజీనగర్‌లో రూ.21 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ దేవర కరుణాకర్‌తో కలిసి శుక్రవారం భూమి పూజచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉషోదయకాలనీలోని గుడిమల్కాపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆస్పత్రిలో చీకటిగా ఉండడాన్ని రోగులు కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వెలుతురు సరిగాలేదని, ఫ్యాన్లు తిరగడం లేదని ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే కార్వాన్ సర్కిల్ ఎస్పీహెచ్‌వో డా.అనురాధతో సెల్‌ఫోన్‌లో మాట్లాడారు. మూడు నెలలుగా చీకటి ఉంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వైర్లు కాలిపోయాయని ఆమె జవాబివ్వగా.. వెంటనే మరమ్మతులు చేయాలని కిషన్‌రెడ్డి ఆదేశించారు.

# కరెంటు లేకుండా వైద్యం
# ఎలా చేస్తున్నారు?

## గుడిమల్కాపూర్ పిహెచ్‌సి సేవలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం



పీహెచ్‌సీలోని విద్యుత్ సమస్యపై విద్యుత్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.

**మెహిదీపట్నం, జనవరి 6, ప్రభాతవార్త :** ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో గత మూడు నెలలుగా కరెంట్ లేకపోతే అధికారులంతా ఏం చేస్తున్నారని కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణీలు, పేషెంట్ల బాధలు కనిపించడం లేదా అంటూ అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్‌లో పర్యటించిన మంత్రి కిషన్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన అనంతరం అక్కడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రోగుల ఇబ్బందులు, వసతుల కొరత, వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో మొత్తం చీకటి ఉండటాన్ని గమనించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇదేమిటని అక్కడి అధికారులను ప్రశ్నించారు. మూడు నెలలుగా వైరింగ్ కాలిపోయి కరెంట్ లేక అంధకారంలోనే విధులను నిర్వహిస్తున్నామని పీహెచ్‌సీ అధికారులు తెలపడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కిషన్‌రెడ్డి ఉన్నతాధికారులకు ఫోన్‌చేసి వెంటనే పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పీహెచ్‌సీలకు కేంద్రప్రభుత్వం కూడా నిధులను మంజూరు చేస్తుంది కాదా... మరమత్తులు ఎందు చేయించడం లేదని మరల అధికారులను అడగడంతో అలాంటిది ఏమీ ఇవ్వడం లేదని అధికారులు బదులిచ్చారు. తక్షణమే పీహెచ్‌సీలో పనులను ప్రారంభించి కరెంట్ వచ్చేలా చూడాలన్నారు. డబ్బులు లేకుంటే తన దృష్టికి తీసుకురావాలి కానీ..విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని మంత్రి కిషన్‌రెడ్డి అధికారులను హెచ్చరించారు. అనంతరం పలువురు పేషెంట్లు, మహిళలతో మాట్లాడి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.

# అంధకారంలో పీహెచ్‌సీ..

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం

కార్వాన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గుడిమల్కాపూర్ పరిధిలోని పీహెచ్‌సీ అంధకారంలో ఉండడంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గుడి మల్కాపూర్ పరిధిలోని ఉషోదయకాలనీలో జరిగిన అభి వృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన పీహెచ్‌సీని సందర్శించారు. ఆస్పత్రి మొత్తం చీకటిగా ఉండ డంతో మంత్రి ఆశ్చర్యపోయారు. చీకట్లో రోగులకు ఎలా వైద్యసేవలు అందిస్తున్నారని, రోగులు పడే ఇబ్బందులు పట్టవా అంటూ వైద్యులను నిలదీశారు. మూడు నెలలుగా వైరింగ్ కాలిపోయి కరెంట్ సరఫరా నిలిచిపోయిందని డాక్టర్లు తెలిపారు. దీంతో మంత్రి కిషన్‌రెడ్డి ఉన్నతాధికారు లకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ గర్భిణులు, చిన్న పిల్లలు, డాక్టర్ల కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నిం చారు. ప్రభుత్వం పీహెచ్‌సీలకు నిధులు అందజేస్తుంటే మర మ్మతులు ఎందుకు చేయించడం లేదన్నారు. నిధులు లేకుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. వెంటనే అధికారులు స్పందించి కరెంట్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కిష న్‌రెడ్డి పలువురు పేషెంట్లు, మహిళలతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు



ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

ఉషోదయ కాలనీలో పలు అభివృద్ధి పనులకు ఆయన శ స్థాపన చేశారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ కార్పొరే దేవర కరుణాకర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆస సిబ్బంది పాల్గొన్నారు.